మరో ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition



వైఎస్ఆర్ జిల్లా చక్రాయపేట మండలం సురభి గ్రామంలో వైఎస్ఆర్సీపి కార్యకర్తలపై రాళ్లు రువ్విన టీడీపీ గుండాలు...



పుంగనూరు నియోజకవర్గంలో పంచాయతీ ఎన్నికల్లో టీడీపీ నేతలు దౌర్జన్యం

కొనసాగిన గూండారాజ్



ఇడుపులపాయలో వైయస్ఆర్సీపీ సర్పంచ్ అభ్యర్థిని అడ్డుకున్న పచ్చ మూకలు



అలవలపాడు క్లస్టర్ పరిధిలో వైయస్సార్ సీపీ అభ్యర్థులను అడ్డుకుంటున్న పోలీసులు, టీడీపీ గుండాలు

రాయలసీమలో దమనకాండ

రాయలపేటలో హేమచంద్ర నామినేషన్ పత్రాలను అధికారికి అందించబోతుండగా చేతుల్లోంచి లాక్కొని చించేశారు. భద్రంపల్లిలో నామినేషన్‌కు వెళ్లిన ఉమాదేవిపై దాడికి పాల్పడగా చేతికి తీవ్ర గాయంమైంది. వేములలో సర్పంచ్ అభ్యర్థులు కేంద్రానికి చేరుకునేలోపే హైస్కూల్ దగ్గర పోలీసులు అడ్డుకున్నారు. ఆ తర్వాత రాళ్ల దాడిలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక ఎన్నికల నామినేషన్ల వేళ పలు జిల్లాల్లో పచ్చ రాబందుల దమనకాండ కొనసాగింది. అభ్యర్థి తన పత్రాన్ని ఎన్నికల అధికారి చేతికి అందించడానికే ఇన్ని అడ్డంకులు దాటాలంటే.. ఆ గ్రామంలో ఎవరెవరు పోటీ చేయాలో నిర్ణయిస్తున్నది అధికార పార్టీ నేతలా? ప్రజలా? అనేది ఇట్టే తెలిసిపోతోంది. పులివెందుల నియోజకవర్గంలో రెండో విడత నామినేషన్లు మొదలయ్యే ముందురాత్రే ఒత్తిళ్లు మొదలయ్యాయని అభ్యర్థుల కుటుంబాలు చెబుతున్నాయి. కణంపల్లిలో అర్ధరాత్రి ఇంటికొచ్చి భర్త ఎక్కడున్నాడని అడిగారని, ఫోన్‌లో బెదిరిస్తే లాక్కున్నారని గ్రామస్థులు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి మొరపెట్టుకున్నారు. తెల్లారేసరికి వేంపల్లిలో అభ్యర్థికి ముళ్లకంచె ఎదురైంది. వేములలో రాళ్లు పడ్డాయి. సుంకేసులలో అభ్యర్థి చేతిలోని పత్రాలు చించేస్తుంటే అక్కడున్న పోలీసులు పక్కకు తప్పుకున్నారు.

పల్నాడులో మహిళలపై దాడులు

పల్నాడులో టీడీపీ మూక దాడులకు మహిళలను ఆస్పత్రికి తరలించే పరిస్థితి దాపురించింది. అనంతవరం అభ్యర్థులను ఎక్కడికి తీసుకెళ్తున్నారని ప్రశ్నించిన మహిళలపై పోలీసులు లాఠీలు ప్రయోగించారని వైయస్సార్సీపీ నేతలు తెలిపారు. చిత్తూరు జిల్లా రొంపిచర్లలో కేంద్రానికి తాళం వేశారని అభ్యర్థులు రోడ్డుపై బైఠాయించారు. ఎన్నికలకు పటిష్ట భద్రత కల్పించామని నవంబర్ 17న ఐజీ బి.రాజకుమారి ప్రకటించారు. కానీ ఆ భద్రత నామినేషన్ పత్రం పట్టుకుని వచ్చిన అభ్యర్థికి ఎందుకు అందలేదని బాధితులు ప్రశ్నిస్తున్నారు. కేంద్రాల వద్ద భద్రత కల్పించి అభ్యర్థులతో నామినేషన్లు వేయించాలని వైయస్సార్సీపీ నేతలు వరుసగా రెండో రోజూ రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరారు.



ఇడుపులపాయ సర్పంచ్ అభ్యర్థిని అడ్డుకున్న పచ్చ మూకలు



దర్శి నియోజకవర్గం చౌటపాలెంలో వైయస్ఆర్సీపీ నామినేషన్‌ను అడ్డుకునేందుకు కర్రలతో వచ్చిన టీడీపీ గుండాలు